ప్రకాశం జిల్లా తేది:02.02.2025

**మార్కాపురం డిఎస్పీ పోలీస్ కార్యాలయమును వార్షిక తనిఖీ నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**సబ్ డివిజన్ పరిధిలో ముఖ్యమైన కేసుల వివరాలు, నేర నియంత్రణ చర్యలు, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ఆరా**

**క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసులను ఛేదించాలి... నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలి**

**గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి**

**నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**

వార్షిక తనిఖీలలో భాగంగా గుంటూరు రేంజ్ ఐ.జి గారు అదివారం మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ ను తనిఖీ చేసినారు. ఈ తనిఖీలలో సబ్ డివిజన్ కార్యాలయ అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. SC/ST, పోక్సో కేసులు, క్రైమ్ రిజిస్టర్స్, GCR రిజిస్టర్స్, మంత్లీ రివ్యూ ఫైల్స్, OE మరియు ఇతర రికార్డ్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. ముందుగా ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు.

సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేరాలు మరియు శాంతి భద్రతల అంశాలపై మార్కాపురం DSP నాగరాజు గారితో క్షుణ్ణంగా చర్చించారు. గతంలో నమోదు కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెట్టి కేసులను నమోదు చేయాలని, రిపీటెడ్ అఫెండర్స్ పై మరియు భూకబ్జాదారులపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఐజి గారు ఆదేశించారు.

ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి పుణ్యాన్నిపెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చెయ్యాలని సూచించారు.

గుంటూరు ఐజి గారి వెంట మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సబ్ డివిజన్ సిఐలు సుబ్బారావు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్ రావు,  ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.








